సాక్షి
అనకాపల్లి
సోమవారం । 22 । జనవరి । 2024



నాణ్యమైన విద్యుత్ సరఫరా

సీఎం జగన్ పాలనలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. 8లో



వైజాగ్ ఆల్ట్రా మారథాన్

బీచ్‌రోడ్డు: వైజాగ్ ఆల్ట్రా పేరుతో ఆదివారం బీచ్‌రోడ్డులో 10కే, 5కే, 3కే విభాగాల్లో మారథాన్‌ను నిర్వహించారు.



ఉత్సాహంగా వాక్‌థాన్

బీచ్‌రోడ్డు: జాతీయ బాలికా వారోత్సవాల్లో భాగంగా ఆదివారం చైల్డ్ రైట్ టు యూ సంస్థ ఆధ్వర్యంలో వాక్‌థాన్ నిర్వహించారు.

న్యూస్‌రీల్

ఢిల్లీ గణతంత్ర వేడుకలకు మార్టూరు సర్పంచ్‌కు ఆహ్వానం



రెవెన్యూనాయుడు

అనకాపల్లి : మండలంలో మార్టూరు గ్రామ సర్పంచ్ కరణం రెవెన్యూనాయుడుకు ఈనెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని (ఆహ్వానం) ఢిల్లీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదివారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా రెవెన్యూనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 13 మంది గ్రామ సర్పంచ్‌లకు ఆహ్వానం వచ్చిందని, కొత్త జిల్లా అనకాపల్లిలో మార్టూరు గ్రామానికి ఈ అవకాశం రావడం శుభపరిణామమని అన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పతకాల పంట



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో సాధించిన మెడల్ చూపుతున్న రామలక్ష్మణదొర

రోలుగుంట : మండలంలోని కంచుగుమల గ్రామానికి చెందిన పరవాడ రామలక్ష్మణ దొర, ఎక్స్ ఎస్‌బీఐ క్యాష్ అధికారికి క్రీడల పట్ల మక్కువ ఎక్కువ. ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించారు. తాజాగా ఇటీవల విశాఖలో నిర్వహించిన రైల్వే న్యూ గ్రౌండ్సు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 100, 200 మీటర్ల పోటీల్లోనూ రెండు గోల్డ్ మెడల్స్, హైజంప్‌లో సిల్వర్ పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెల 2 నుంచి 4వ తేదీ వరకూ ముంబైలో సోమయ్య విద్యా విహార్ యూనివర్శిటీలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.

సీఐల బదిలీలు..!

రేంజ్ పరిధిలో నలుగురు బదిలీ



నర్సీపట్నం రూరల్ సీఐగా బి.హరి

సాక్షి, అనకాపల్లి : విశాఖ రేంజ్ పరిధిలో నలుగురు సీఐలకు బదిలీలు అయ్యాయి. రేంజ్ పరిధిలో వీఆర్‌లో ఉన్న ఒకరికి పోస్టింగ్, అనకాపల్లి రూరల్, నర్సీపట్నం రూరల్, దిశా పోలీస్‌స్టేషన్ సీఐలను వీఆర్‌కు బదిలీ చేశారు. రేంజ్ వీఆర్‌లో ఉన్న బి.హరిని నర్సీపట్నం రూరల్ సీఐగా పోస్టింగ్ కల్పించారు. అక్కడ పనిచేసే సీఐ రమణయ్యను, అనకాపల్లి రూరల్ సీఐ ఎ.రవికుమార్, దిశా పోలీస్‌స్టేషన్ సీఐ టి.లక్ష్మిలను రేంజ్ వీఆర్‌లకు బదిలీ చేశారు. ఆదివారం ఈ మేరకు విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు డయల్ యువర్ మేయర్

డాబాగార్డెన్స్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉద యం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమం అనంతరం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించనున్నారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో పాల్గొనదలచే వారు 1800 4250 0009 టోల్‌ఫ్రీ నంబరుకు నేరుగా మేయర్‌కు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఫోన్ చేసి సమస్యలు తెలపవచ్చు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని మేయర్ హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ కోరారు.

శ్రీరామ.. నీ నామమెంతో రుచిరా..

అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా వాడ వాడలా రామనామాన్ని జపిస్తున్నారు. టీవీల్లో రామవిగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలనే చూస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఇంటింటికీ అక్షింతలు ఇప్పటికే పంపిణీ చేయగా, ఇప్పుడు ఇంటిపై అలంకరించుకునేందుకు జెండాలను అందిస్తున్నారు. కొత్తకోటలో ఒక భక్తుడు ఇలా పెద్ద బెలూన్‌ను తన మేడపై కట్టి రామభక్తిని చాటుకున్నాడు. –రావికమతం



కొత్తకోటలో ఒక మేడపై ఎగురుతున్న శ్రీరాముని చిత్రంతో భారీ బెలూన్

ఆహా..అయోధ్య

ఎం. కోడూరు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు నెయ్యిదోండ గోపాల్ పెన్సిల్ ముల్లు మీద అయోధ్య రామయ్య ఆలయం చెక్కాడు. ఇది రూపొందించడానికి ఆరు గంటలు సమయం పట్టిందని గోపాల్ తెలిపారు. ఎం. కోడూరులో గ్రామ వలంటీరుగా పనిచేస్తున్న గోపాల్ గతంలో పలు సూక్ష్మ కళాఖండాలు చెక్కి అందరి ప్రశంసలు అందుకున్నారు. –మాడుగుల రూరల్



పెన్సిల్ ముల్లుపై చెక్కిన అయోధ్య ఆలయం (ఇన్‌సెట్) మైక్రో ఆర్టిస్ట్ గోపాల్

సూక్ష్మలిపిలో..

తూటిపాలకు చెందిన మైక్రో రైటర్ రవికుమార్ అంగుళం సైజులో శ్రీరామరక్షా స్తోత్రం, సుందరకాండం సూక్ష్మలిపిలో రాశాడు. సోమవారం అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీరామరక్షా స్తోత్రం 38 శ్లోకాలను 14 పేజీల్లోనూ, సుందరకాండం 109 శ్లోకాలను 35 పేజీల్లో సూక్ష్మలిపిలో రాశాడు. అందరికీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా కోరాడు. –మాకవరపాలెం



అంగుళం సైజులో శ్రీరామరక్షా స్తోత్రం పుస్తకం

కంటికి రెప్పలా...

గొలుగొండ మండలం, గుండుపాలకు చెందిన తిప్పిన రామలక్ష్మి ఈ నెల 2వ తేదీన ఏరియా ఆస్పత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది...అయితే బిడ్డ ఏడవ లేదు సరికదా. ఆయాసం, ఫిట్స్‌తో బిడ్డ బాధపడుతుంటే ఆ తల్లి తల్లడిపోయింది. బిడ్డకు ఆస్పత్రి ఎస్ఎన్‌సీయూలో 12 రోజుల పాటు అందించిన అత్యవసర వైద్యంతో బిడ్డ తేరుకోవడంతో కుటుంబికులు ఊపిరి పీల్చుకున్నారు..

అదే మండలం, కొమిర గ్రామానికి చెందిన వై.దేవి నెలలు నిండకుండానే గత ఏడాది అక్టోబర్ 17న ఏరియా ఆస్పత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ ఉండాల్సిన దానికంటే బరువు తక్కువ (కేజీ 500 గ్రాములు) ఉండడం, షుగర్ తక్కువగా ఉండడం, ఆయాసంతో బాధపడడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వైద్యుల సూచన మేరకు వెంటనే పక్కనే ఉన్న ఎస్ఎన్‌సీయూలో బిడ్డను చేర్పించారు. పది రోజులు చికిత్స అందించడంతో రుగ్మతల నుంచి బిడ్డ ఆరోగ్యం కుదుటపడింది. ప్రసవం దగ్గర నుంచి క్రిటికల్ పరిస్థితిలో ఉన్న బేబీకి సత్వర వైద్య సేవలు అందించి 102 వాహనంలో తల్లి, బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చారు.

- తల్లీబిడ్డల సంరక్షణలో రాష్ట్రంలోనే నంబర్ వన్
- కార్పొరేట్‌కు దీటుగా ఏరియా ఆస్పత్రి
- నవజాత శిశువులకు ఉత్తమ వైద్యసేవలు



ఏరియా ఆస్పత్రి

నర్సీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పసిబిడ్డల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోంది. పసికందులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా నయం చేసి..బిడ్డని క్షేమంగా తల్లికి అప్పగించేందుకు ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక నవజాత సంరక్షణ యూనిట్(స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్–ఎస్ఎన్‌సీయూ)ను అందుబాటులోకి తీసుకువచ్చారు. శిశు సంరక్షణ పేరిట ఆధునిక సేవలను అందుబాటులోకి తెచ్చింది. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో 12 మండలాల ప్రజలకు ఆస్పత్రి పెద్ద దిక్కుగా ఉంది. మాతా, శిశు సంరక్షణ వార్డులో సిబ్బంది చిరునవ్వులతో చికిత్స అందిస్తున్నారు. ప్రసవం దగ్గర నుంచి పుట్టిన బిడ్డకు నాణ్యమైన వైద్యం అందించి ప్రాణం పోస్తున్నారు. పసూతి సేవలు అందించడంలో రాష్ట్రంలోనే ఏరియా ఆస్పత్రికి గుర్తింపు లభించింది.


నవజాత శిశువులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఎస్ఎన్‌సీయూ(స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్) 24 గంటలు పనిచేస్తోంది. ఆస్పత్రిలో 15 మంది డాక్టర్లు సేవలు అందిస్తుండగా వీరిలో ఇద్దరు చిల్డ్రన్ స్పెషలిస్టులు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రిలో ప్రతి నెలా 300 నుంచి 400 మంది గర్భిణులు ప్రసవాలు నిమిత్తం చేరుతుంటారు. పసిబిడ్డలకు అవసరమైన సదుపాయాలు కల్పనకు పది పడకలతో ఎస్ఎన్‌సీయూ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌లో విలువైన వార్మర్లు, ఫోటో థెరపీ మిషన్‌లు ఏర్పాటు చేశారు. ప్రైవేట్‌గా వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి వారికి ఎస్ఎన్‌సీయూ ఎంతో దోహదపడుతుంది. ప్రతి రోజు 70 నుంచి 80 పిల్లలు వైద్య సేవలు పొందుతున్నారు.

వార్మర్లు..

బరువు తక్కువగా ఉండడం, ఆయాసం, ఏడవకపోవడం, ఎక్కువగా కామెర్లు ఉండడం, ముర్రు మింగడం, నెలలు నిండకుండానే జన్మించడం, గుండె, మెదడు వాపు, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, పసికందులను ప్రమాదంలోకి నెడుతుంటాయి. ఈ రకమైన లక్షణాలు ఉన్న శిశువులకు వార్మర్స్, ఫొటోథెరపీ, సెంట్రల్ ఆక్సిజన్ వంటి సేవలు అందిస్తున్నారు.

ఫోటో థెరపీ..

అప్పుడే పుట్టిన బిడ్డలకు కామెర్లు వ్యాపిస్తే , బిడ్డల ప్రాణానికి ముప్పు వాటిల్లకుండా అక్కడక్కడే ఫోటో థెరపీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.





చిన్నారులకు ఫోటో థెరపీ సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది, ఏరియా ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్

నిరంతర వైద్య సేవలు..



ఆస్పత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నాం. వైద్యులతో పాటు పిల్లల అత్యవసర సేవల విభాగాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నాం. తల్లి, బిడ్డల సంక్షరణలో రాష్ట్రంలోనే ఆస్పత్రి ప్రథమ స్థానంలో నిలిచింది. ఆస్పత్రికి గుర్తింపు రావడానికి వైద్యులు, సిబ్బంది కృషి ఎంతో ఉంది. – డా.నీలవేణిదేవి (ఆస్పత్రి సూపరింటెండెంట్, చిల్డ్రన్ స్పెషలిస్టు)

3 రోజుల్లో... 1.28 లక్షల ఇళ్లలో...!



- శరవేగంగా కుల గణన
- ఆదివారం కొనసాగిన ఇంటింటి సర్వే
- 8,127 క్లస్టర్ల పరిధిలో 1,28,491 ఇళ్లల్లో పూర్తి
- ఈ నెల 28 నాటికి 2.7 లక్షల ఇళ్లల్లో సర్వే పూర్తి చేయడమే లక్ష్యం
- ఓసీ, బీసీ, ఎస్టీ, ఎస్సీ కేటగిరిలో 726 కులాల గుర్తింపు
- ఆధార్ వివరాలతో పాటు ఈ–కేవైసీ
- జిల్లాలో 522 సచివాలయాల్లో కొనసాగుతున్న సర్వే

సాక్షి, అనకాపల్లి : కులాల వారీగా జనాభా, వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధి తెలుసుకోవడానికి..సముచిత విధాన నిర్ణయాలు చేపట్టడానికి వీలుగా కుల గణన ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఈ నెల 19 నుంచి కులగణన జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన ఆదివారం సెలవు లేకుండా అధికారుల ఆదేశాల మేరకు కొనసాగింది. ఈ నెల 28 వరకూ ఈ ఇంటింటి సర్వే జరుగుతోంది. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక మొబైల్ యాప్ సహాయంతో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ, ఓసీ, బీసీ కేటగిరిలో 726 కులాల జాబితాను ప్రత్యేక యాప్‌లో పొందుపరిచారు. 9 రోజుల పాటు జరిగే ఈ ఇంటింటి సర్వే పారదర్శకంగా ఉండేలా ఆధార్ వివరాలతో పాటు బయోమెట్రిక్‌తో ఈ–కేవైసీ కూడా చేస్తున్నారు.

ఇంటింటి సర్వేలో నమోదు కాకుంటే...

ఇంటింటి కులగణన ప్రక్రియలో వివిధ కారణాలతో నమోదు చేసుకోకుండా మిగిలిన వారి కోసం ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకూ సంబంధిత కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా ఒకరు వెళ్లి వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ, బీసీ, సాంఘిక సంక్షేమ శాఖలతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల శాఖలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఆధ్వర్యంలో కులాల సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించారు.

24 మండలాల పరిధిలో...

అనకాపల్లి (జీవీఎంసీ), నర్సీపట్నం అర్బన్, యలమంచిలి అర్బన్‌తో పాటు 24 మండలాల పరిధిలో కులగణన మూడో రోజు కొసాగింది. జిల్లాలో ఉన్న 522 గ్రామ సచివాలయాల పరిధిలో మూడు రోజుల్లో 8,127 క్లస్టర్ల పరిధిలో 1,28,491 ఇళ్లల్లో పూర్తి చేశారు. 2,71,573 మందికి సర్వే చేశారు. జనవరి 28 నాటికి 2.7 లక్షల ఇళ్లల్లో సర్వే పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారు.

సర్వేపై సమగ్ర శిక్షణ



జిల్లాలో మూడు రోజులుగా కుల గణన సాగుతుంది. ప్రజలంతా సర్వేకు బాగా సహకరిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ప్రత్యేక మొబైల్ యాప్ సహాయంతో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. పారదర్శకంగా నిర్వహించడానికి ఇంటిలో ఒకరిది బయోమెట్రిక్ కూడా తీసుకుంటున్నాం. ఈ సర్వేపై వివిధ వర్గాల ప్రజలు, ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి జిల్లా స్థాయి సదస్సులనూ ఇప్పటికే నిర్వహించారు. జోనల్, మండల, సచివాలయ స్థాయిలో సిబ్బంది అందరికీ ఈ సర్వేపై సమగ్ర శిక్షణ కూడా అందించాం. ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించాం.
– రవిపట్టాన్ శెట్టి, కలెక్టర్, అనకాపల్లి జిల్లా

యోధుల మధ్య పోరు

- నేటి నుంచి విశాఖలో ఆల్‌ఇండియా పోలీస్ కమాండో పోటీలు
- పోటీలను ప్రారంభించనున్న రాష్ట్ర హోం మంత్రి
- 23 టాప్ కమాండో బృందాల పోటీ

విశాఖ స్పోర్ట్స్: అసాధారణమైన శక్తి సామర్థ్యాలతో శత్రుశ్రేణులపై పోరాడేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన యోధుడే కమాండో. వారి శారీరక, మానసిక దృఢత్వం, షూటింగ్ పరాక్రమం, నాయకత్వ లక్షణాల అంచనా వేసేందుకు ఏటా ఆల్‌ఇండియా పోలీస్ కమాండో (ఏఐపీసీసీ) పోటీలు నిర్వహిస్తున్నారు. విశాఖలోని గ్రేహౌండ్స్ గ్రౌండ్స్‌లో సోమవారం నుంచి పోటీలు ప్రారంభం కానున్నా యి. తొమ్మిది రోజుల పాటు జరగనున్న పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల పోలీసుల బలగాలు, కేంద్ర సాయుధ బలగాలు పోటీపడనున్నాయి. దేశంలోని 23 ప్రత్యేక పోలీస్ బలగాల మధ్య పోటీలు జరగనున్నాయి. పోటీలను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ప్రారంభించనున్నారు.

ఐదు దశల్లో..

ఏఐపీసీసీ పేరిట విశాఖలో జరిగే పోటీల్లో దాదాపు 700 మంది కమాండోలు పోటీపడనున్నారు. కమాండ్ కేటగిరీలో జరిగే పోటీలు దశల్లో జరుగుతాయి. ప్రతి దశలోనూ వ్యక్తిగా కాని దళంగా కాని పొందిన పాయింట్ల ఆధారంగా విజేతను ప్రకటిస్తారు. ఎలైట్ పర్వత శిక్షణ పొందిన ఫోర్స్ ఐటీబీపీ డిఫెండింగ్ చాంప్ హోదాలో బరిలోకి దిగనుంది. గతేడాది ఈ ఫోర్స్ మూడు వందల మార్కులకు గాను 262.85 పాయింట్లతో విజేతగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ 235.19 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. వ్యక్తిగత విభాగంలోని ఐదు దశల్లో మొత్తంగా వంద పాయింట్లకుగాను పోటీ ఉంటుంది.



ప్లాన్ బ్రీఫింగ్

ప్రతిష్టాత్మకంగా..



దేశంలోని 23 ప్రత్యేక దళాలకు చెందిన కమాండోలు పోటీపడుతున్నారు. పోటీలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నాం. డీజీపీ కార్యాలయంతో పాటు సీపీ కార్యాలయం, రెవెన్యూ, జీవీఎంసీ చక్కటి తోడ్పాటు అందిస్తున్నాయి. –మీనా, అడిషనల్ డీజీ

సీఎం జగన్ సభకు స్థల పరిశీలన



మిందివానిపాలెం వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ నేతలు

తగరపువలస/ఆనందపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర నాయకులు, ప్రజాప్రతినిధులతో ఈనెల 27న నిర్వహించనున్న సభకు అనువైన స్థలం కోసం నాయకులు ఆదివారం పరిశీలన చేశారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విజయనగరం జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను, పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు తదితరులు పర్యటించారు. సంగివలస జాతీయరహదారి పక్కన ఉన్న స్థలాన్ని, ఆనందపురం మండలంలోని శొంఠ్యాం పంచాయతీ పరిధిలోని మిందివానిపాలెం, పెద్దిపాలెం వద్ద గల స్థలాలను పరిశీలించారు. వాహన రాకపోకలు, పార్కింగ్ సదుపాయాలు, సీఎం రావడానికి వీలుగా హెలీపాడ్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని స్థలాలను పరిశీలించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు రానుండడంతో అందరికీ అనువుగా ఉండే స్థలాన్ని ఎంపిక చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర యూత్ కో–ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, ఆనందపురం, భీమిలి జెడ్పీటీసీ సభ్యులు కోరాడ వెంకటరావు, గాడు వెంకటప్పడు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, ఆనందపురం పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో విద్యుత్ కేంద్రానికి ప్రతిపాదనలు

- మామిడిపల్లిలో 132/33 కేవీ ఈహెచ్‌టీ కేంద్రం ఏర్పాటుకు పరిశీలన
- ఉమ్మడి విశాఖ జిల్లా ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎస్ఈ ఎల్.మహేంద్రనాథ్ వెల్లడి



విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్ఈ మహేంద్రనాథ్

దేవరాపల్లి : మండలంలోని మామిడిపల్లిలో 132/33 కేవీ ఈహెచ్‌టీ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని ఉమ్మడి విశాఖ జిల్లా ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎస్ఈ ఎల్.మహేంద్రనాథ్ తెలిపారు. మండలంలోని తారువ నూతన సబ్‌స్టేషన్ వద్ద ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

మామిడిపల్లిలో రూ.10 కోట్ల వ్యయంతో ఈ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు 4 ఎకరాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని పరిశీలిస్తున్నామన్నారు. చింతలపూడిలో రీ వేంపడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ కింద 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటుకు రూ.3.50 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. తారువలో రూ.3.76 కోట్లతో నిర్మించిన 33/ కేవీ విద్యుత్ ఉప కేంద్రం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగిందని, దీని ఏర్పాటుకు గ్రామానికి చెందిన గొర్రుపోటు తమ్మునాయుడు 50 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందించారని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌తో దేవరాపల్లి, చీడికాడ మండలాలకు చెందిన 20 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు.

మాడుగుల నియోజకవర్గంలోని 10 విద్యుత్ సబ్‌స్టేషన్ల ద్వారా 78 వేల విద్యుత్ సర్వీస్‌లకు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు త్రీఫేజ్ కరెంట్ 9 గంటలు, మిగిలిన కనెక్షన్లకు 24 గంటల పాటు ఇస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాకు ఎక్కడైనా అంతరాయం లేదా సమస్యలు ఉత్పన్నమైతే తమ శాఖకు చెందిన టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

మొబైల్ యాప్‌లో కరెంటు బిల్లులు

కరెంట్ బిల్లులను మొబైల్ ద్వారా ఈస్టన్ పవర్ యాప్‌లో చెల్లించుకోవాలని, తద్వారా బిల్లును సైతం డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఎస్ఈ అన్నారు. తారువ సబ్‌స్టేషన్ ద్వారా తమ గ్రామానికి విద్యుత్ సరఫరా చేయాలని ఎం.అలమండ ఎంపీటీసీ పోతల వెంకటరావుకు విద్యుత్‌శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈయన వెంట ఏపీఈపీడీసీఎల్ ఈఈలు చెల్లిబాబు, రాజ్‌కుమార్, రామకృష్ణ, డీఈఈ గౌరీ ప్రసాద్, ఏఈఈ కె.శంకరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అన్ని రోడ్లూ అభివృద్ధి చేస్తాం

రోడ్డు పనులు పరిశీలించిన విప్ కరణం ధర్మశ్రీ



రావికమతంలో తారురోడ్డు పనులను పరిశీలిస్తున్న విప్ ధర్మశ్రీ

రావికమతం: బీఎస్ రోడ్డుతోపాటు నియోజకవర్గంలోని అన్ని రోడ్లూ అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రావికమతంలో ఆర్అండ్‌బీ ప్రత్యేక గ్రాంటుతో నిర్మిస్తున్న తారు రోడ్డు, సీసీడ్రైనేజీ పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవంగా ఈ పనులు గత డిసెంబర్ నెలాఖరుకు కావాల్సి ఉందన్నారు. కాంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల జాప్యమైందన్నారు. ఇకపై ఈ రోడ్డుతోపాటు నియోజకవర్గంలో నిధులు మంజూరైన పలు రహదారులను శరవేగంగా పూర్తి చేస్తామన్నారు.

జనసేనలో చేరుతున్నా..

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ



మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

తుమ్మపాల(అనకాపల్లి): త్వరలో జనసేన పార్టీలో చేరనున్నట్లు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని పెంటకోట కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన అభిమానుల ఆత్మీయ సమావేశంలో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఎం జగన్ వ్యక్తిగత ఏజెండాతో మాత్రమే రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి మండలి ఏర్పాటు చేసి అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి నీరందించాలన్నారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భీశెట్టి బాబ్జీ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ తోట నగేష్, కొణతాల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ గండి రవికుమార్, అభిమానులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో నాణ్యమైన విద్యుత్

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- తారువలో రూ.3.76 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం
- లో ఓల్టేజీ, విద్యుత్ అంతరాయ సమస్యలకు చెక్



విద్యుత్ ఉప కేంద్రం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గృహ, వ్యవసాయ కనెక్షన్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువలో రూ. 3.76 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సీఎం జగన్, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి నూతన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రూ. 3.76 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో నెలల వ్యవధిలోనే నిర్మాణం చేపట్టి పండగ వాతావరణంలో ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా దేవరాపల్లి, చీడికాడ మండలాలకు చెందిన 20 గ్రామాలకు విద్యుత్ సరఫరా కానుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న లోఓల్టేజీ, తరుచూ విద్యుత్ అంతరాయ సమస్యలు తీరుతాయన్నారు. అనంతరం సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపిన డిప్యూటీ సీఎంను స్థానికులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లె అనురాధ, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎస్ఈ ఎల్.మహేంద్రనాథ్, ఈఈలు చెల్లిబాబు, రాజ్‌కుమార్, డీఈఈ రామకృష్ణ, గౌరీ ప్రసాద్, ఏఈఈ కె.శంకరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలం నాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త మహిళా కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీ లలితానాయుడు, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్ గొంప వరహాలమ్మ, ఎంపీటీసీ అవుగడ్డ రామదేవి, వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రాకుల గంగాభవానీ పాల్గొన్నారు.

దూసుకొచ్చిన మృత్యువు

- బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్
- అన్నదమ్ములు మృతి
- గొల్లపేటలో విషాదం



ప్రమాదంలో మృతి చెందిన సురేష్‌కుమార్, రమేష్‌కుమార్

పూసపాటిరేగ: మండలంలోని గొల్లపేటకు చెందిన నక్కాన రాము, ఆదిలక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో నక్కాన సురేష్‌కుమార్, నక్కాన రమేష్‌కుమార్, నక్కాన సునీత ఉన్నారు. సునీత ఏడాది కిందట వ్యక్తిగత కారణాలతో మృత్యువాత పడింది. మిగిలిన ఇద్దరు కుమారులు అనకాపల్లి జిల్లా నక్కపల్లి హెటిరో డ్రగ్స్ కెమికల్ పరిశ్రమలో కార్మికులుగా కొన్నాళ్లుగా పని చేస్తున్నారు. వీరిద్దరూ సంక్రాంతి పండగ కోసం స్వగ్రామం గొల్లపేటకు వచ్చారు. సంక్రాంతి తరువాత శనివారం తాత గారింటికని ఎరుకొండ వెళ్లారు. అక్కడ సరదాగా గడిపి ఆదివారం వేకువజామున 5 గంటల సమయంలో స్వగ్రామం గొల్లపేటకు బైక్‌పై బయలుదేరారు. పేరాపురం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వీసు రోడ్డులోకి వచ్చేటప్పటికీ ఎదురుగా మట్టి లోడుతో వస్తున్న ట్రాక్టర్ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో సురేష్‌కుమార్(26), రమేష్‌కుమార్(25) సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతదేహాలకు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం సుందరపేట సీహెచ్‌సీకి తరలించారు. ఎస్ఐ జి.బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో గొల్లపేటలో విషాదం అలుముకుంది.

వరుస మరణాలు నింపిన విషాదం

ఒకే కుటుంబంలో ఏడాది కాలంలో ముగ్గురు సంతానం మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు రాము, ఆదిలక్ష్మి రోదనలు మిన్నంటాయి. తమ సంతానంపై దేవుడికి ఎందుకింత కోపమంటూ వారు కన్నీరుమున్నీరయ్యారు. తమ సంతానమంతా మృతి చెందగా తాము ఇంకా ఎవరి కోసం బతకాలంటూ రోదిస్తున్నారు. తమను కూడా ఆ దేవుడు తీసుకుపోతే బాగున్నంటూ కన్నీంటి పర్యంతమయ్యారు. వారి అరణ్య రోదనలు చూపరులను కంటతటి పెట్టించాయి.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల బాసట

రూ.50 వేల అందజేత



నగదు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కె.కోటపాడు: తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు మృతితో అతని కుటుంబానికి పూర్వ విద్యార్థులు బాసటగా నిలిచారు. మండలంలోని చౌడువాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2006–07 బ్యాచ్ పదో విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వీరంతా ఆదివారం ఇక్కడ 17 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొంది. మొత్తం 60 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతి గదులను కలియ తిరిగి నాటి తీపి గురుతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా సహచర విద్యార్థి దుర్గి శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందగా, పేదరికంతో ఉన్న అతని కుటుంబానికి రూ.50 వేలు అందజేశారు.

సీఎం సభను విజయవంతం చేయండి

పార్టీ నాయకులకు విప్ ధర్మశ్రీ పిలుపు



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం/రావికమతం: భీమిలిలో ఈనెల 27న జరగనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. చోడవరం, రావికమతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వలంటీర్లతో ఆదివారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని ఆయన సూచించారు. పార్టీ బలోపేతానికి మరింతగా పనిచేయాలన్నారు. సీఎం సభకు చోడవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లేలా అంతా కృషి చేయాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, పచ్చమీడియా చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఇప్పటికే పలు రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే నిదర్శనమని చెప్పాలన్నారు. మళ్లీ ఈ ప్రభుత్వమే రావాల్సిన ఆవశ్యకత ఉందని వివరించాలన్నారు. కార్యక్రమంలో రావికమతం ఎంపీపీ పైల రాజు, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, వైస్ ఎంపీపీ భవానీప్రసాద్, చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజాన నర్సింహులు, నాయకుడు గాలి రమణబాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బంటు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఒకరి మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు



మృతి చెందిన తేజ

గొలుగొండ: రెండు బైకులు అతివేగంగా వచ్చి ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఏఎల్‌పురంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామంలో తీర్థం చూసేందుకు కొంకసింగి గ్రామానికి చెందిన కొలగాన తేజ(24) తన బైక్‌పై వచ్చాడు. గొలుగొండకు చెందిన నేమాపు మధు(20), చప్పా సూర్యకుమార్(26) మరో బైక్‌పై వచ్చారు. అర్ధరాత్రి సమయంలో కొలగాన తేజ తన స్నేహితుడిని గొలుగొండ మార్గంలో గుజ్జు మానుపాలక వద్ద దించి మరలా ఏఎల్‌పురం వెళ్తుండగా, అదే మార్గంలో గొలుగొండ వస్తున్న మధు, సుర్యకుమార్ బైకు పరస్పరం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ తరలిస్తుండగా, మార్గమధ్యంలో మాకవరపాలెం వద్ద తేజ మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు కేజీహెచ్‌లో వైద్య సేవలు పొందుతున్నారు. మధు తలకు బలమైన గాయంకాగా, సూర్యకుమార్ తలకు గాయమై కాలు, చేయి విరిపోయాయి. ప్రమాదంలో బైకులు నుజ్జునుజ్జు అయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

1న తులసీరావు కాంస్య విగ్రహావిష్కరణ

యలమంచిలి వ్యవసాయ క్షేత్రంలో కుటుంబీకుల పూజలు



ఆడారి తులసీరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కుటుంబీకులు

యలమంచిలి రూరల్: ఆంధ్రా కురియన్ స్వర్గీయ ఆడారి తులసీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. యలమంచిలి పట్టణానికి సమీపంలో తులసీరావు సొంత వ్యవసాయ క్షేత్రంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించిన చోట ఏడడుగుల విగ్రహాన్ని నెలకొల్పేందుకు ఆయన కుటుంబీకులు జయలక్ష్మి, సంతోష్‌కుమార్, తదితరులు ఆదివారం పూజలు చేశారు. వేద పండితులు ఆరాధ్యుల సుబ్రహ్మణ్యశర్మ, ఆనివెళ్ల శ్రీనివాస శర్మ ఇందుకు సంబంధించిన తంతు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన తులసీరావు కృషి, పట్టుదలతో ఉన్నత స్థానానికి చేరుకున్న ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వచ్చే నెల ఒకటిన తులసీరావు జయంతి సందర్భంగా అధికారికంగా విగ్రహావిష్కరణ చేసి, అదే ప్రదేశంలో భారీ తీర్థం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో తులసీరావు అల్లుడు కృష్ణ, కోడలు వరలక్ష్మి, విశాఖ డెయిరీ ఎండీ వెంకటరమణ, ఆడారి రాధాకృష్ణ, కే కోదండరామయ్య, ఆడారి పూరీ జగన్నాథం, సుందరపు బాబ్జీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, దూది నర్సింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ కేపీ కొండలరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మేనేజర్ ప్రభాకర్రావు, విశాఖ డెయిరీ డైరెక్టర్లు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరుగుడు జలపాతం వద్ద సందడి



నాతవరం: సరుగుడు జలపాతం చూసేందుకు సందర్శకులు పోటెత్తారు. ఆదివారం ఇక్కడ ఎత్తయిన రెండు కొండల మధ్యలోంచి జాలువారే జలపాతంలో వీరు జలకాటాలాడుతూ సందడి చేశారు. ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇక్కడ స్నానమాచరించి అనంతరం సహపంక్తి భోజనాలు చేసి సాయంత్రం వరకు ఆట పాటలతో కాలక్షేపం చేశారు. అదేవిధంగా తాండవ రిజర్వాయరుపైనా సందర్శకులు తాకిడి కనిపించింది.

తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య



ఉరేసుకున్న కుమార్

అచ్యుతాపురం: తండ్రి ఫోన్లో మందలించాడని మనస్తాపం చెందిన ఓ యువకుడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన అచ్యుతాపురం మండలం చోడపల్లి శివారు లే అవుట్‌లో ఆదివారం చోటు చేసుకుంది. కాకినాడలో జగన్నాథపురానికి చెందిన ఆటో డ్రైవర్ కాకి నాగేశ్వరరావు తన కుమార్తెను చోడపల్లికి చెందిన యువకుడికి ఇచ్చి వివాహం చేశాడు. రెండు మాసాల క్రితం ఈ వివాహమైంది. పండగకు అమ్మవారి ఇంటికొచ్చిన సోదరితో ఉదయ్‌కుమార్ తోడుగా అత్తవారి ఊరైన చోడపల్లికి వచ్చారు. పండగను సరదాగా గడిపిన అతడికి ఆదివారం ఉదయం కాకినాడ నుంచి తండ్రి నాగేశ్వరరావు ఫోన్ చేయడంతో మాట్లాడారు. వీరిద్దరి మధ్య సంభాషణ అనంతరం మనస్తాపానికి గురైన కుమారుడు తన చిన్న బావ స్కూటీని తీసుకెళ్లి సాని కాలువ లే అవుట్ వద్ద చెట్టుకు ఉరేసుకున్నాడు. దాంతో అటు కాకినాడలోనూ, ఇటు చోడపల్లిలోనూ విషాదం నెలకొంది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బుచ్చిరాజు తెలిపారు.

ఒకదానినొకటి ఢీకొన్న మూడు లారీలు

- ఇద్దరు డ్రైవర్లకు గాయాలు
- లక్కవరం వద్ద ఘటన



లక్కవరం వద్ద ఒకదానినొకటి ఢీకొన్న లారీలు (ఇన్‌సెట్) గాయపడిన లారీ డ్రైవర్ రాజగోపాల్

యలమంచిలి రూరల్: అతివేగంతో వారు నడుపుతున్న వాహనాలను అదుపు చేయలేకపోవడంతో మూడు లారీలు ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు. ఈ ఘటన యలమంచిలి మండలం లక్కవరం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. యలమంచిలి రూరల్ హెడ్ కానిస్టేబుల్ ఎర్రబ్బాయి వివరాల ప్రకారం.. 16వ నెంబరు జాతీయ రహదారిపై యలమంచిలి మండలం లక్కవరం వద్ద హైవే నిర్వహణ సంస్థకు చెందిన నీటి ట్యాంకర్ లారీ సిబ్బంది డివైడర్‌పై మొక్కలకు నీటిని పంపింగ్ చేస్తున్నారు. విశాఖపట్నం నుంచి ముంబయికి వెళ్తున్న కంటెయినర్ లారీ అదుపుతప్పి ట్యాంకర్ లారీని ఢీకొట్టింది. అదే సమయంలో విశాఖ నుంచి తమిళనాడుకు వెళ్తున్న మరో లారీ వేగాన్ని డ్రైవర్ నియంత్రించలేకపోవడంతో కంటెయినర్ లారీని వెనుక నుంచి ఢీకొంది. ఒకదానినొకటి ఢీకొనడంతో వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉండిపోయాయి. దీంతో గంటసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. హైవే పెట్రోలింగ్ పోలీసులు, యలమంచిలి రూరల్ పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన కంటెయినర్ లారీ డ్రైవర్ సమీద్ నజీర్ పఠాన్, మరో లారీ డ్రైవర్ రాజగోపాల్ గాయపడ్డారు. వీరిని అంబులెన్సులో యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేశారు. అనంతరం సమీద్ నజీర్ పఠాన్ తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. మరో డ్రైవర్‌కు యలమంచిలి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ తెలిపారు.

జ్యూస్ సెంటర్‌పైకి దూసుకొచ్చిన కారు

మాకవరపాలెం: జ్యూస్ సెంటర్‌పైకి కారు దూసుకెళ్లిన ఘటన మండలంలోని వెంకన్నపాలెంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొర్లి గణేష్‌కు విశాఖ–నర్సీపట్నం ప్రధాన రోడ్డు పక్కనే జ్యూస్ సెంటర్ ఉంది. సాయంత్రం అనకాపల్లి నుంచి నర్సీపట్నం వైపు వస్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి దానిపైకి దూసుకొచ్చింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

మహిళలకు 'ఆట'విడుపు

- ఆటల పోటీల్లో ఉత్సాహం పాల్గొన్న గృహిణులు
- కుటుంబ బాధ్యతల నుంచి ఉపశమనం
- చిన్ననాటి రోజులు గుర్తుచేసుకున్న వైనం
- 'ఆడుదాం ఆంధ్రా' క్రీడల నిర్వహణపై హర్షం



గెలుపొందిన దిబ్బపాలెం మహిళల జట్టు



కబడ్డీ ఆడుతున్న గృహిణులు

చీడికాడ: ప్రజలకు సరైన శారీరక వ్యాయామం లేక రోగాల బారిన పడుతున్నారు. దీనికితోడు ఎంతోమంది వారంతా వంటింటికే పరిమితమయ్యారు. కుటుంబ బాధ్యతలతో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడు ఆడుదాం – ఆంధ్రా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పలు క్రీడల్లో పోటీపడుతూ తమ చిన్ననాటి రోజులు గుర్తు చేసుకుంటున్నారు. తమలో దాగిన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వహ్వా అనిపిస్తున్నారు. క్రీడాకారుల ప్రతిభ పల్లెల్లోనే మసకబారుతోంది. దీన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం – ఆంధ్రా పోటీలు నిర్వహిస్తోంది. ఇందులో నాలుగు పదుల వయసు దాటిన మహిళలు సైతం ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తమలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ చిన్నపిల్లల వలె సత్తా చాటుతున్నారు. తాజాగా చీడికాడలో మండల స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విద్యావంతులు, నిరక్షరాస్యులు, గృహిణులు పాల్గొన్నారు. వీరి ఆటను చూసేందుకు చుట్టుపక్కల జనాలు ఎగబడుతున్నారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం – ఆంధ్రా గేమ్స్‌ను నిర్వహించడం వల్ల ఏళ్లు తరబడి కుటుంబ బాధ్యతలతో నలిగిపోతున్న తమకు ఆటవిడుపునిచ్చాయని, చదువుకున్న రోజులు గుర్తుకు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఏటా ఈ గేమ్స్ నిర్వహిస్తే వంటింటికే పరిమితమైన మహిళలు మానసిక ఒత్తిడిని అధిగమించగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళా కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో దిబ్బపాలెం సచివాలయం, మహిళల షటిల్ విజేతగా అర్జునగిరి సచివాలయం నిలిచింది.

చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి



నాకు పెళ్లయి పదేళ్లవుతోంది. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. రోజూ ఇంటి, వంట పనులకే సరిపోతోంది. నాకు కబడ్డీ అంటే చాలా ఇష్టం. నేను చదివే రోజుల్లో పాఠశాలలో ఆడేదాన్ని. పదో తరగతితో చదువు ఆపేశాను. పెళ్లి కావడంతో నా ఆలోచనలు, ఇష్టాలన్నీ అక్కడితో ఆగిపోయాయి. ఇప్పుడు జగనన్న ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్రా గేమ్స్‌లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నా. తోటి మహిళలతో ఆడుతుంటే నా చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి.

– జొన్నా సన్యాసమ్మ(34), గృహిణి, దిబ్బపాలెం, చీడికాడ మండలం

చిన్నపిల్లలైపోయాం..



ఆడుదాం – ఆంధ్రా గేమ్స్ మాలాంటి వంటింటి కుందేళ్లకు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. ఉదయం లేచిన దగ్గర నుంచి ఇంటి బాధ్యతలతో విసిగిపోయిన మాకు ఈ ఆటల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతోంది. మా ఒత్తిడిని మరిచిపోయి చిన్నపిల్లలం అయిపోయాం. జగనన్నకు మహిళల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

– బోగం సన్యాసమ్మ(38), గృహిణి, పెదగోగాడ, చీడికాడ మండలం

ఏటా గేమ్స్ నిర్వహించాలి



ఆడుదాం – ఆంధ్రా గేమ్స్‌లో ఆసక్తి, ఉత్సాహం కలిగిన వారు పాల్గొనవచ్చని చెప్పడంతో నాలో ఆశలకు రెక్కలొచ్చాయి. ఎక్కడా లేని ఉత్సాహంతో ఆటల పోటీల్లో పాల్గొన్నా. ఇదే విధంగా ఏటా నిర్వహిస్తే ఇంకా చాలా మంది గృహిణులు, చిరు ఉద్యోగులు ప్రతిభను చాటేందుకు ముందుకొస్తారు.

– రెడ్డి రాము(45), గృహిణి, చీడికాడ గ్రామం, మండలం

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

గొలుగొండ: పేదల ఆరోగ్యం కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని సర్పంచ్ పత్తి రమణ తెలిపారు. పుత్తడిగైరంపేటలో ఆదివారం పలువురు లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ పథకం బ్రోచర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతీ పాలకులు, అధికారులు పాల్గొన్నారు.

బెల్లం ధరలు



ఆదివారం మార్కెట్ సెలవు...

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,720	4,340
మొదటి రకం	3,630	4,100
రెండో రకం	3,450	3,700
మూడోరకం	3,130	3,440

అనకాపల్లి సినిమాలు

గుంటూరు కారం	రాజా
గుంటూరు కారం	సత్యనారాయణస్క్రీన్-1
హనుమాన్	సత్యనారాయణస్క్రీన్-2
నా సామిరంగ	షిర్డిసాయి
సైంధవ్	పర్తిసాయి
సలార్ (రెండుషోలు)	వెంకటేశ్వర
గుంటూరు కారం(రెండుషోలు)	
నా సామిరంగ	శ్రీసత్య
హనుమాన్	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 100 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. 'ఎ'పాజిటివ్-8 యూనిట్లు, 'బి'పాజిటివ్-21 యూనిట్లు, 'ఒ'పాజిటివ్-61 యూనిట్లు, 'ఎబి'పాజిటివ్-7 యూనిట్లు, 'ఒ'నెగెటివ్-2 యూనిట్లు, 'ఎబి'నెగెటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (9703619706) నంబరులో సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఆదివారం 221 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 163 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (08924223595)ని సంప్రదించవచ్చు.

సంబరాల్లో సందడి చేసే.. పంచదార చిలుకలు



అచ్చుల నుంచి వెలికి తీస్తున్న పంచదార చిలుకలు



ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధం చేస్తున్న పంచదార చిలుకలు



అమ్మకానికి సిద్ధం చేసిన పంచదార చిలుకలు

- వారసత్వంగా కొనసాగుతున్న పురాతన వృత్తి
- పెళ్లిళ్లు.. తీర్థాలప్పుడే ఆదాయం అంటున్న తయారీదారులు

కశింకోట : సంబరాలు, తీర్థాల్లో పంచదార చిలుకలు పలకరిస్తాయి. తీపిని అందిస్తాయి. ఆత్మీయతను, అనుబంధాన్ని పెంచుతాయి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఆకట్టుకుంటాయి. వీటి తయారీకి కశింకోట ప్రసిద్ధి చెందింది. వారసత్వంగా వీటి తయారీని వృత్తిగా చేపట్టి పలు కుటుంబాలు జీవనాన్ని నెట్టుకొస్తున్నాయి. పంచదార చిలుకలు లేకుండా సంబరాలు, గ్రామాల్లో నిర్వహించే తీర్థాలు, పరసలు జరగవంటే అతిశయోక్తి కాదు. వీటి కొనుగోలు పట్ల చిన్న పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు ఆసక్తి చూపుతారు. ఇవి తీపిగా ఆకర్షణీమైన రంగులు, పరిమాణం, ఆకారాల్లో లభ్యం కావడంతో పాటు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. దీంతో వీటిని కొనుగోలు చేసి కొందరు ఇళ్లలో కొంత కాలం దాచుకుని తమకు నచ్చినప్పుడు తింటుంటారు. మరికొందరు షో కేసుల్లో ఆకర్షణ కోసం పెట్టుకుంటారు. ఇవి రూ.5 నుంచి రూ. వంద వరకు వివిధ సైజుల్లో లభిస్తాయి. ఎక్కువగా గులాబీ రంగులో రామ చిలుకల ఆకారంలో ఇవి ఉంటాయి. కొన్ని కాషాయం, పంచదార రంగులో లభిస్తాయి. తాజ్ మహల్, పన్నీరు బుడ్డి, చిన్నారుల బొమ్మల ఆకారాల్లో అమ్మకానికి పెడతారు. వీటిని ఆసక్తిగా తీర్థాల్లో కొనుగోలు చేస్తుంటారు. కొందరు వీటిని తమ చిరకాల మిత్రులు, ఆత్మీయులకు అందజేసి తమ అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకుంటారు. కశింకోటలో తయారు చేసే చిలుకలకు డిమాండ్ ఉంది. జిల్లాలోని పరవాడ, యలమంచిలి, అచ్యుతాపురం, తాళ్లపాలెం తదితర ప్రాంతాల్లో జరిగే తీర్థాల్లో విక్రయించడానికి వ్యాపారులు వచ్చి ఇక్కడ కొనుగోలు చేసి తీసుకెళతారు. ఇక్కడితో పాటు జిల్లాలోని వడ్డాది, నర్సీపట్నం, కొప్పాక, పాయకరావుపేట తదితర ప్రాంతాల్లో కూడా తయారు చేస్తారు. వీటిని తయారు చేయడానికి ఎక్కువ పదార్థాలు అవసరం లేదు.

తయారీ ఇలా..

పంచదార చిలుకల తయారీకి పంచదార, ఆకర్షణ కోసం రంగు అవసరం అవుతాయి. పంచదారను పాత్రలో ముదురు పాకం వచ్చే వరకు మరిగిస్తారు. ఆ పాకాన్ని చెక్కతో తయారు చేసిన అచ్చుల్లో పోస్తారు. అది ఆరి గట్టిపడిన కొద్ది సేపటి తర్వాత వాటిని వెలికి తీసి అమ్మకానికి సిద్ధం చేస్తారు. వీటికి సంక్రాంతి, ఆ తర్వాత జరిగే తీర్థాలు, ఉగాది తీర్థాల సమయంలోనే డిమాండ్ ఉంటుంది. ఆ తర్వాత కొందరు సంప్రదాయంగా వివాహాది శుభ కార్యాలు, రజస్వల సమయంలో సారె రూపంలో వినియోగిస్తారు. ఆ సమయంలో ఆర్డర్‌ను అనుసరించి తయారు చేస్తారు. సంక్రాంతి సీజన్‌లోనే వీటి తయారీదారులకు లభిస్తుంది. ఆ సమయంలో రోజుకి సుమారు 40 కిలోల వరకు పంచదార చిలుకలను తయారు చేస్తారు. మిగిలిన రోజుల్లో పిండి వంటలు తయారు చేసి సంతల్లో విక్రయిస్తూ కుటుంబ జీవనం నెట్టుకొస్తారు. కశింకోటలోని వడ్డి వీధిలో గతంలో సుమారు 20 కుటుంబాలు పైబడి ఇదే వృత్తిగా జీవనం సాగించేవి. కాల క్రమంలో అధునాతనంగా స్వీట్లు రావడంతో వీటికి డిమాండ్ తగ్గింది. కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లిపోయారు. దీంతో ఇప్పుడు కేవలం నాలుగు కుటుంబాల వారు మాత్రమే పంచదార చిలుకల తయారీని వృత్తిగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుంచి చేతి వృత్తిగా రుణాలు అందించి ప్రోత్సాహకం అందిస్తే నిలదొక్కుకోవడానికి అవకాశం కలుగుతుందని తయారీదారులు ఆశిస్తున్నారు.

వారసత్వ వృత్తిగా పంచదార చిలుకల తయారీ..



మూడు దశాబ్దాలు పైబడి వారసత్వంగా పంచదార చిలుకల తయారు నిర్వహిస్తున్నాం. సంక్రాంతి సంబరాలు, తీర్థాల రోజుల్లోనే మాకు ఉపాధి దొరుకుతుంది. ఆ తర్వాత మరో పని రాక పిండి వంటలు తయారు చేసి సంతల్లో అమ్ముకుని ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నాం. ఈ వృత్తికి పెట్టుబడి మేమే సమకూర్చుకోవాల్సి వస్తోంది. పంచదార చిలుకల తయారీని చేతి వృత్తిగా గుర్తించి రుణాలు అందిస్తే ప్రోత్సాహకరంగా ఉంటుంది.

– ఆకుల లక్ష్మణరావు,
పంచదార చిలుకల తయారీదారు, కశింకోట

ఆలయాల్లో స్వచ్ఛభారత్

కశింకోట : స్థానిక కోదండ సీతారామచంద్రమూర్తి స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం బీజేపీ, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ప్రతినిధి రాజారావు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు శిష్టి అప్పారావు, బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు అవసరాల నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న తుప్పలను తొలగించి శుభ్రపరిచారు.

జనసేనలో చేరుతున్నా..

- మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ



మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

తుమ్మపాల(అనకాపల్లి): త్వరలో జనసేన పార్టీలో చేరనున్నట్లు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని పెంటకోట కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన అభిమానుల ఆత్మీయ సమావేశంలో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఎం జగన్ వ్యక్తిగత ఏజెండాతో మాత్రమే రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి మండలి ఏర్పాటు చేసి అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి నీరందించాలన్నారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భీశెట్టి బాబ్జీ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ తోట నగేష్, కొణతాల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ గండి రవికుమార్, అభిమానులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సీతారాముల తీర్థం



తాళ్లపాలెంలో సీతారాములకు పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్



తాళ్లపాలెంలో సీతారాముల తీర్థ సందడి

కశింకోట : మండలంలో పేరొందిన తాళ్లపాలెం సీతారాముల తీర్థ మహోత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. మండల గ్రామాలతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి ఈసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా సీతారామాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ తదితరులు రాముని దర్శించుకున్నారు. తీర్థంలో కలియతిరిగారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, పార్టీ నాయకులు లగిశెట్టి గణేష్, అద్దంకి సతీష్, మునిలినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తీర్థంలో రంగుల రాట్నాలు, ఆకాశ చక్రంపై ఉత్సాహంగా యువకులు, పెద్దలు తిరుగాడారు. జారుడు బల్లలపై పిల్లలు జారుతూ ఉత్సాహంగా గడిపారు. ఉత్సవంలో మహిళల అలంకరణ వస్తువులు, బొమ్మలు, పంచదార చిలుకలు, స్వీట్లు, వంట సామాన్లు, తినుబండారాలు వగైరా అమ్మకాలు జోరుగా సాగాయి. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఇవి ఆహూతులను అలరించాయి. తీర్థం సందర్భంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా సీఐ వినోద్‌కుమార్ సిబ్బందితో పర్యవేక్షించారు.



జారుడు ఫోంపై నుంచి జారుతున్న చిన్నారులు



విద్యుద్దీపాల సెట్టింగ్



రంగులరాట్నంపై తిరుగుతున్న యువత



ఆకాశ చక్రంపై తిరుగుతున్న యువత

సీఎం జగన్ పాలనలో నాణ్యమైన విద్యుత్

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- తారువలో రూ.3.76 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం
- లో ఓల్టేజీ, విద్యుత్ అంతరాయ సమస్యలకు చెక్



విద్యుత్ ఉప కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గృహ, వ్యవసాయ కనెక్షన్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువలో రూ. 3.76 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సీఎం జగన్, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి నూతన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రూ. 3.76 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో నెలల వ్యవధిలోనే నిర్మాణం చేపట్టి పండగ వాతావరణంలో ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా దేవరాపల్లి, చీడికాడ మండలాలకు చెందిన 20 గ్రామాలకు విద్యుత్ సరఫరా కానుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న లోఓల్టేజీ, తరుచూ విద్యుత్ అంతరాయ సమస్యలు తీరుతాయన్నారు. అనంతరం సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపిన డిప్యూటీ సీఎంను స్థానికులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లె అనురాధ, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎస్ఈ ఎల్.మహేంద్రనాథ్, ఈఈలు చెల్లిబాబు, రాజ్‌కుమార్, డీఈఈ రామకృష్ణ, గౌరీ ప్రసాద్, ఏఈఈ కె.శంకరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలం నాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త మహిళా కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీ లలితానాయుడు, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్ గొంప వరహాలమ్మ, ఎంపీటీసీ అవుగడ్డ రామదేవి, వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్గాకుల గంగాభవానీ పాల్గొన్నారు.



ముగిసిన గౌరీపరమేశ్వరుల
మహోత్సవం


అలరించిన సాంస్కృతిక ప్రదర్శన


మహోత్సవంలో మందుగుండు వెలుగులు

అనకాపల్లి : స్థానిక వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఆదివారం తెల్లవారు జామున ముగిసింది. శనివారం నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకూ అమ్మవారి మహోత్సవాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లా ప్రజలు అమ్మవారి ఉత్సవాన్ని తిలకించారు. గౌరీపరమేశ్వరులను పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగిస్తు, సోమవారం తెల్లవారు జామున స్థానిక శారదా నదిలో నిమజ్జనం చేసినట్లు కమిటీ అధ్యక్షుడు వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు తెలిపారు. నేలవేషాలు, స్టేజ్ ప్రొగ్రాంలు, స్థానిక జీవీఎంసీ మున్సిపాల్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసి మందుగుండు ఆకట్టుకున్నాయి. ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వి.సుబ్బరాజు, సీఐలు శంకరరావు, టి.శ్రీను బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

పేదలకు అన్న సమారాధన


పేదలకు భోజనం అందజేస్తున్న మందపాటి జానకీరామరాజు తదితరులు

అనకాపల్లి : అన్ని దానాలకంటే అన్నదానం ఎంతో గొప్పదని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అన్నారు. స్థానిక గాంధీనగరం పాతకోర్టువీధి వెనుక సాయిబాబా మందిరంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం కేక్ కట్ చేసి, దుప్పట్లు పంపిణీ చేసి, అన్నసమారాధ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకలు నిర్వహించే సమయంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, పార్టీ సీనియర్ నేతలు ఆడారి శ్రీనివాసరావు, కారుకుండి కన్నబాబు, బుద్ద భాస్కర్, పలకా వాసు, దొడ్డి హరిబాబు, కొమ్మన శంకర్, మేడిశెట్టి గణేష్, పెదిరెడ్ల సూర్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సందడి

అనకాపల్లి : ఏరా.. బాగున్నావా? ఏం చేస్తున్నావు.. పిల్లలు ఎంత మంది.. అంటూ జీవీఎంసీ పెద్ద హైస్కూల్ 1984–85 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. మండలంలో సత్యనారాయణపురం మామిడితోటలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. దేశంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒక దగ్గర కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. హైస్కూల్లో చదువుతున్న రోజుల్లో ఉపాధ్యాయులతో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వచ్చే ఏడాదికి 40 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా కుటుంబ సమేతంగా మండలంలో జొజ్జన్న కొండ వద్ద సమావేశం నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు తీర్మానం చేసుకున్నారు. అదే రోజు సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు ములుకూరి రామకృష్ణ, అప్పికొండ మహేష్, చెరుకూరి సుబ్బారావు, బొట్టా చిన్నియాదవ్, గుడాల సత్యనారాయణ, నగిరెడ్డి చంటి తదితరులు పాల్గొన్నారు.











నేడు రక్తదాన శిబిరం

అనకాపల్లి : అక్కిరెడ్డిపాలెం పంచాయతీ పరిధి ఎన్టీఆర్ కాలనీలో సోమవారం ఉదయం 10 గంటలకు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సీహెచ్‌ఎన్ అగ్రహారం పీఏసీఎస్ డైరెక్టర్, పంచాయతీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నారిపిన్ని ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ శిబిరం ఏర్పాటు చేశామని, ముఖ్య అతిథులుగా ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్ హాజరవుతారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ జరుగుతుందన్నారు.

ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం

అనకాపల్లి : మండలంలో వెంకుపాలెం గ్రామంలో సీతారాముల తీర్థ మహోత్సవం ఆదివారం జరిగింది. ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీఎస్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

యోగ శిక్షకుల పోస్టుల భర్తీకి చర్యలు

అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ ఆవరణలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో తాత్కాలిక ప్రాతిపదికన యోగ శిక్షకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయుర్వేద ఇన్‌చార్జి వైద్యురాలు ఎ.శిరీష ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన స్త్రీ, పురుషుల (యోగా గురువులు) నుంచి ఈనెల 24 మధ్యాహ్నం 1 గంటలోపు తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9848399599 నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.





